మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

మహిళా రక్షణే ధ్యేయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 'పోలీస్ అక్క' ప్రారంభం

తెలంగాణ చౌక్, డిసెంబర్ 17 : జిల్లాలో మహిళా రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్‌శాఖ మందుకుసాగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో పోలీస్ అక్క అనే కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అక్క పేరుతో మహిళా కానిస్టేబుల్‌ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఎంపిక కాబడిన షీ టీంకు సహాయకంగా ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు సందరిస్తూ పోక్సో యాక్ట్, ఈవ్ టీసింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. షీటీం, డయల్ 100తో పాటుగా పోలీస్ అక్క ఫోన్ నంబర్లు కూడా ఆయా విద్యాసంస్థలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్ఐ వీనిత, ప్రమీల, షీ టీం సిబ్బంది ఉన్నారు.

23 నుంచి క్రికెట్ పోటీలు

ఇల్లంతకుంట, డిసెంబర్ 17 : ఈ నెల 23 నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని మండల క్రీడా సంఘం అధ్యక్షుడు మామిడి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మాదక ద్రవ్యాల నివారణ, యువతలో మార్పు కోసం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ సహకారంతో టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23 సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్‌నంబర్ 9705302483, 9052720343, 9491 324774 లను సంప్రదించాలన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంతరావు
- పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష

మాట్లాడుతున్న వసంతరావు

కలెక్టరేట్, డిసెంబర్ 17 : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా సిబ్బంది ముందుకు సాగాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం వసంతరావు సూచించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీహెచ్‌సీ సిబ్బందితో ఆయన నార్మల్ డెలివరీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది గర్భవతులపై వారికి అన్ని విధాలా చెకప్‌లు చేయించి నార్మల్ డెలివరీ కోసం ప్రభుత్వ దవాఖానలకు వెళ్లేలా ప్రోత్సహించాలని తెలిపారు. అన్ని కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలు సాధించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. రజిత, డా. అంజలి, డీడీఎం కార్తీక్, సీహెచ్‌వో బాలచంద్రం, డెమో రాజకుమార్, బాలయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 17: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురిజల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెను చార్జీలు పెండింగ్‌లో ఉన్న వాటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి శ్రీధర్, సీఐటీయూ జిల్లా నాయకులు రాజశేఖర్, కేవీపీఎస్ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, డీవైఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లారం ప్రశాంత్, మధ్యాహ్న భోజన మండలాధ్యక్షురాలు బాలమణి, మ్యాకల కవిత, గడప సంధ్య, మాసం రజిత, పులి వసంత, మాట్ల దేవేంద్ర, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకి

- కేటీఆర్ పిలుపు మేరకు కదం తొక్కిన బీఆర్ఎస్ నాయకులు
- ఊరూరా అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత

వేములవాడ, డిసెంబర్ 17 : ఎన్నికల సమయంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏడాదిలో పూర్తిగా రైతులపై వ్యతిరేకంగా వ్యవహరిస్తూ చివరికీ జైలు జీవితం గడుపుతున్న రైతుకు గుండెవొప్పి వచ్చినా బేడీలతో దవాఖానకు తీసుకెళ్లిన తీరుతోనే తేటతెల్లమైందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. లెగిచర్ల రైతుకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా

బోయినపల్లి : అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సిటీ భూముల కోసం లగిచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కనీసం గుండెవొప్పి వచ్చిందని బాధపడుతున్న రైతుకు బేడీలు వేసి, దవాఖానకు తీసుకొచ్చి బేడీలతో వైద్యం చేయించి, బాధిత కుటుంబాల్లో తీరని ఆవేదన నింపారన్నారు. అధికారంలోకి వచ్చి రైతు రుణమాఫీలోనూ, రైతు భరోసాలోనూ, కనీసం ఉచిత విద్యుత్‌లోనూ అన్నింటిలోనూ మోసానికి పాల్పడిన సీఎం రేవంత్ రెడ్డి చివరికి బేడీలు వేసి, రైతులను కంటతడి పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ మనుగడ సాధించలేదని ఇందుకు తగిన మూల్యం తప్పక చెల్లించుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నరాల శేఖర్, నాయకులు రామతీర్థపు రాజు, కమలాకర్ రెడ్డి, దేవరాజు, రాంబాబు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అంజని కుమార్, రాంబాబు, వాసాల శ్రీనివాస్, రాధా కిషన్ రావు, అంజత్ పాషా, సందీప్, షేక్ రఫీక్, అప్పర్ ఉన్నారు.

వేములవాడ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతులకు బేడీలు సరికాదు.. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు

ముస్తాబాద్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సు రేందర్‌రావు పేర్కొన్నారు. మండలం నుంచి బీఆర్ఎస్ నా యకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి సిరిసిల్ల పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య. మండల బీఆర్ఎస్ నాయకులు, ఈడుగురాళ్ల సంతోష్ గౌడ్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బైరి శ్రీనివాస్, కొండా శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్ పాల్గొన్నారు.

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

ఇల్లంతకుంట, డిసెంబర్ 17 : లగచర్లను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు.. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లే నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి, కేవీఎన్ రెడ్డి, ఒగ్గు నర్సయ్య, రాజిరెడ్డి, వెంకన్న, పరుశరాం, అనిల్, సలీం, సాదుల్, రఘు, రాములు, అంజయ్య, చందన్, సూర్య, స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి, డిసెంబర్ 17 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పాలనను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బీఆర్ఎస్ మండల రైతు సంఘం అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, తదితరుల ఉన్నారు.

ముస్తాబాద్ : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

లింక్ డాక్యుమెంట్ పోయినది

★ కోమటిరెడ్డి@ వెనుగంటి శ్రీలత W/o. అనిల్‌కుమార్ వెనుగంటి 45 సం|| ధర్మారం మండలంలోని ధర్మారం గ్రామంలోని 6-7 ఇంటికి చెందిన గిఫ్టెడ్ డాక్యుమెంట్ నెంబర్|| 2783/2012 పాత ఇంటి నుండి కొత్త ఇంటికి సామాన్ షిఫ్ట్ చేయగా లింక్ డాక్యుమెంట్ పోయినది. కావున దొరికినవారు క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు: ఫ్లాట్‌నెం||1409, పుప్పాలగూడ, కాచగూడ మండలం, జిల్లా రంగారెడ్డి. లింగారెడ్డి-9100892805, తిరుపతి-8309660376
NTK-335040

CHANGE OF NAME

★ Mule Muninder S/o. Narsaiah My Spouse Name Mule VijayaLaxmi (Old Name) H.No. 4-131/1, Satrajupally Vemulawada Mandal Rajanna Sircilla Dist. My Spouse Name was Changed to MULE LAXMINARASAMMA (New Name)
NTK-337452

WANTED SALESMEN

★ Shifa Herbal Oil's లో పని చేయుటకు 10th Pass అయి Telugu, Hindi, English, వచ్చిన వారు కావలెను. 10000+Bonus+,20L Insurance+ Company Vehicle. Sircilla.Cell: 8247082435
NTK-337453

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

క్షయ నిర్మూలనకు కృషి

రుద్రంగి, డిసెంబర్ 17: క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామని మండల వైద్యాధికారి సంపత్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిపోర్టు ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంఎల్‌హెచ్‌పీలు అర్చన, లక్ష్మిప్రసన్న, లావణ్య, ఎఎన్‌ఎంలు రాజేశ్వరి, విజయ పాల్గొన్నారు.

నేడు ఎస్సీ ఏక సభ్య కమిషన్ రాక..

కలెక్టరేట్, డిసెంబర్ 17: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ నేడు 18న బుధవారం విచారణ కమిషన్ డా జస్టీస్ షమీమ్ అక్తర్ కరీంనగర్‌నకు వస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు 18న కరీంనగర్ జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని (జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల) ఎస్సీ కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో 18న ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జస్టీస్ షమీమ్ అక్తర్ స్వీకరిస్తారని తెలిపారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం.. వైకుంఠ రథం

కార్యదర్శులకు వైకుంఠ రథాన్ని అప్పగిస్తున్న దాతలు

కోనరావుపేట, డిసెంబర్ 17 : తల్లిదండ్రులపై ప్రేమతో పుట్టిన ఊరికి తమ వంతు సహకారం అందించాలని కొడుకులు గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు. మండలంలోని నిమ్మపల్లికి చెందిన విక్కుర్తి దేవమ్మ, లింబయ్య మృతి చెందగా, వారి జ్ఞాపకార్థం తమ కుమారులు రాంచంద్రం, మధుకర్, మచ్చింద్ర, అనిల్ కలిసి వైకుంఠ రథాన్ని గ్రామ ప్రత్యేకాధికారి అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కు జ్ఞాపికగా అందించారు. తల్లిదండ్రులపై మమకారంతో గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేసిన కుమారులను గ్రామస్తులతో పాటు అధికారులు అభినందించారు.

పశు వైద్యాధికారిగా నిఖిల

ముస్తాబాద్, డిసెంబర్ 17: మండల పశువైద్యాధికారిగా నిఖిల మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ గతంలో పశువైద్యాధికారిగా పనిచేసిన జ్యోతి సంవత్సరం బదిలీపై వెళ్లగా, అప్పటి నుంచి డాక్టర్ హరిత ఇన్‌చార్జిగా పని చేస్తున్నారు. కాగా, ముస్తాబాద్ చెందిన ఓ రైతు ఆవును మండల కేంద్రంలోని పశువైద్య శాలకు తీసుకు రాగా, డాక్టర్‌తో పాటు సిబ్బంది లేక పోవడంతో ఆము మృతి చెందింది. దీంతో స్థానికులు దవాఖాన ఎదుట ఆవుతో నిరసన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, వారంలో నూతనంగా డాక్టర్ నియమిస్తామని చెప్పి, నిఖిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, మంగళవారం మండల పశు వైద్యాధికారిగా నిఖిల విధుల్లో చేరారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.

గురుకుల పాఠశాల తనిఖీ..

వేములవాడ, డిసెంబర్ 17: పట్టణంలోని బోయినపల్లి గురుకుల బాలుర పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి శ్రవణ్‌కుమార్ తనిఖీ చేశారు. బియ్యం, నూనె, ఇతర ఆహార పదార్థాలు, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

తాటి చెట్లను కట్‌చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ముస్తాబాద్, డిసెంబర్ 17 : అనుమతులు లేకుండా తాటి చెట్లను కాల్చి, కట్‌చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు ఎక్సైజ్ అధికారులను కోరారు. మండల కేంద్రానికి చెందిన బాలసాని నారాయణ, బాలసాని బాలరాజు, నరేశ్ వారి వ్యవసాయ పొలాల్లో దాదాపుగా 25 తాటి చెట్లకు పైగా ఉన్నాయని, కాగా, ఎలాంటి అనుమతి లేకుండా వారు చెట్లను కట్ చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై ముస్తాబాద్ గీత కార్మికులు ఎక్సైజ్ శాఖ సీఐకి ఫిర్యాదు చేశారు. వారు వచ్చి పరిశీలించి, ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ తమ బతుకు దేరువే ఈత, తాటి చెట్లని, అలాంటి వాటిని కోయడంతో మాకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. భవిష్యత్‌లో మరెవరూ ఇలా చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

తాటి చెట్లను ఎక్సైజ్ అధికారులకు చూపుతున్న గీత కార్మికులు

చేశారు. పట్టణాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండి లక్ష్మయ్య, బొంగోని రాములు, మద్దికుంట ఎల్లయ్య, రాములు, రాజారాం, కొత్తపల్లి బాలయ్య, రంగయ్య, సత్తయ్య, వేముల రాజేశం, శ్రీను, నారాయణ, అక్కపల్లి యాదగిరి, బొంగోని అయోధ్య, పెద్దూరి దేవేందర్, బీ ఆంజనేయులు, బీ రాజం, బాలసాని దేవరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల దీక్షలు

దీక్షలు చేస్తున సమగ్ర శిక్షా ఉద్యోగులు

కలెక్టరేట్, డిసెంబర్ 17 : జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మే కొనసాగుతోంది. కాగా, ఎనిమిదో రోజు మంగళవారం సిరిసిల్ల జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మే శిబిరాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ సందర్శించి, ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. తన వంతుగా ప్రభుత్వ పెద్దలకు రిప్రజెంటేషన్ చేస్తానని మీ సమస్య పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇప్పపూల దేవేందర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఉపేందర్, దేవరాజు, ఆకుల శ్రీనివాస్, నగేశ్ చందన్ కుమార్, రాజేంద్రప్రసాద్, రవి, మల్లేశం, వెంకటస్వామి పాల్గొన్నారు.

వేములవాడలో ఘనంగా పెన్షనర్ డే

వేములవాడ, డిసెంబర్ 17 : ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ఒక రోజు ఉండాలని కొట్లాడి సాధించుకొని 42 ఏండ్లు అవుతుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పీ సత్తయ్య అన్నారు. మంగళవారం పెన్షనర్ డే సందర్భంగా పట్టణంలోని రాజన్న ఆలయ టీఎన్జీవో భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించి, వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972వ సంవత్సరంలో రిటైర్డ్ అయిన డీఎస్ నఖరా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపై సుప్రీంకోర్టులో దీర్ఘకాలంగా కొట్లాడి ఇది సాధించారని చెప్పారు. ప్రతి ఏడాది సంఘంలోని సీనియర్లను సన్మానించి, సత్కరిస్తామని దీనిలో భాగంగానే సుధాకర్, ఆంజనేయులు, రాములుతో పాటు మరో 13 మందిని సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎస్‌టీవో బాలరాజు, వేములవాడ విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు పీ సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా సత్తయ్య యాదవ్, కోశాధికారి ఎస్ రాజేశం, ఉపాధ్యక్షుడు కే సాంబశివ రావు, ఉమామహేశ్వర శర్మ, విశ్వేషం, సత్యనారాయణ, సుధాకర్, మాధవాచారి ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

బైక్ చోరీ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 17 : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పెరుగుపల్లికి చెందిన దాసరి అజయ్‌కుమార్ తన బైక్‌ను గొల్లపల్లిలో ఓ దుకాణం ఎదుట పార్కింగ్ చేయగా, చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న గొల్లపల్లిలోని గణపల్లి టెక్స్‌టైల్స్ ముందు తన పల్సర్‌బైక్‌ను పార్కింగ్ చేసి, పని ముగించుకొని తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. పలు చోట్ల బైక్ కోసం వెదికినప్పటికీ ఆచూకి లభించలేదు. దీంతో మంగళవారం ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

భూక్యాతండాలో శిలాఫలకం ధ్వంసం

ధ్వంసమైన శిలాఫలకం

వీర్నపల్లి, డిసెంబర్ 17 : మండలంలోని భూక్యాతండా పరిధి రాశిగుట్టతండాలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల శిలఫలకాన్ని ఓ యువకుడు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో నాలుగేళ్ల క్రితం రూ.2.50 కోట్లతో వంతెన నిర్మించి, శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి ట్రాక్టర్ అజాగ్రత్తగా నడుపగా శిలాఫలకం ధ్వంసమైనట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పీఆర్ ఏఈ శ్రీనివాస్ ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎల్లాగౌడ్ తెలిపారు. కాగా, ధ్వంసమైన శిలాఫలకాన్ని కట్టిస్తానని యువకుడు గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ఒకరి జైలు

కోనరావుపేట, డిసెంబర్ 17 : నిర్లక్ష్యంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌కు 18 నెలల జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు సీఐ వేంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన గడిపల్లి మల్లేశం, తాటకర్ల శంకర్ అనే ఇద్దరు వ్యక్తులు పనికి వెళ్లేందుకు సింగరవేణి కిషన్ ట్రాక్టర్ ఎక్కారు. ఈక్రమంలో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న కిషన్ నిర్లక్ష్యంగా నడపగా ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడింది. దీంతో ట్రాలీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతిచెందారు. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రాయుడు కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా ఎస్సై సూచనల మేరకు కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను ప్రవేశపెట్టారు. కేసు పూర్వపరాలు పరిశీలించి జిల్లా న్యాయవాది ప్రేమలత తీర్పును వెల్లడించారు. సింగరవేణి కిషన్‌ను నేరస్తుడిగా పరిగణిస్తూ నిందుతుడికి జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

చందుర్తి, డిసెంబర్ 17 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, ఎంఈవో వినయ్‌కుమార్, నాయకులు పులి సత్తయ్య, మ్యాకల గణేశ్, మర్రి కిష్టయ్య, ఉపాధ్యాయులు, పీఈటీలు ఉన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

కుల బహిష్కరణపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 17 : మండల కేంద్రానికి చెందిన అల్లం శ్రీకాంత్‌ను వ్యక్తిగత కక్షతో కుల బహిష్కరణ చేసినందుకు 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. మున్నూరు కాపు సంఘం నుంచి తనను బహిష్కరించినట్లు సంఘం తీర్మానం బుక్‌లో రాసి సదరు తీర్మానాన్ని చదువుతున్న వీడియో గ్రూపులో పంపడంతో తాను, తన భార్య మనోవేదనకులోనైనట్లు శ్రీకాంత్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు.. సంఘ సభ్యులైన బాధ రమేశ్, బండారి బాల్‌రెడ్డి, నంది కిష్, ఎడపల్లి కిరణ్, సల్వాల శ్రీనివాస్, అల్లం లక్ష్మణ్, బాధ రాజు, ఎడపల్లి పర్శరాములుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

కోనరావుపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు

కోనరావుపేట,